<u>**న్యూక్లియర్ సెక్యూరిటీ సమ్మిట్ లో పాల్గొనేందుకు USA వెళ్తున్న ప్రధాన మంత్రి**</u>

<u>**(31 మార్చ్ – 01 ఏప్రిల్, 2016)**</u>

మార్చ్ 22, 2016

1. 31 మార్చ్ – 01 ఏప్రిల్, 2016 లలో వాషింగ్టన్ DC లో జరగనున్న నాలుగవ న్యూక్లియర్ సెక్యూరిటీ సమ్మిట్ లో ప్రధాన మంత్రి పాల్గొననున్నారు. మొదటి న్యూక్లియర్ సెక్యూరిటీ సమ్మిట్ వాషింగ్టన్ DC లో (ఏప్రిల్ 2010) లో జరుగగా, తరువాతి సదస్సులు సియోల్ (మార్చ్ 2012) మరియు ది హేగ్ (మార్చ్ 2014) లో జరిగాయి.

2. న్యూక్లియర్ తీవ్రవాదం తో ప్రపంచానికి పొంచివున్న ముప్పు మరియు తీవ్రవాదులు మరియు ఇతర అనధికార వ్యక్తులు సున్నితమైన న్యూక్లియర్ పదార్థాలను మరియు పరిజ్ఞానాన్ని చేజింకించుకొకుండా ఆపటానికి అవసరమైన అత్యవసర చర్యలపై నేత-స్థాయి దృష్టి కేంద్రికరించేలా చేయటంలో న్యూక్లియర్ సెక్యూరిటీ సమ్మిట్ ప్రక్రియ ముఖ్య భూమిక పోషిస్తున్నది. 2016 సదస్సు ఇదివరకు NSS విడుదల చేసిన పత్రాలు/ కార్యచరణ ప్రణాలి పై పురోగతిని చర్చిస్తుంది మరియు భవిష్య కార్యాచరణ రూపురేఖలను కూడా చర్చిస్తుంది.

3. NSS 2016 సైడ్ లైన్ లో ప్రధాన మంత్రి ద్వైపాక్షిక సమావేశాలలో కూడా పాల్గొంటారు.

న్యూ ఢిల్లీ
మార్చ్ 22, 2016